## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   సోమవారం 28 అక్టోబర్ 2024   పేజీలు : 6   వెల : 2.00


## దీపావళికి ఇందిరమ్మ ఇండ్లు..

### పండుగ తర్వాత ఒకట్రెండు రోజుల్లో ముగు




**మన వార్త** పేదలకు, ఉద్యోగులకు ప్రభుత్వం దీపావళి కానుకలు ప్రకటించింది.మొదటి విడతలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ తీర్మానించింది. దీపావళి పండుగ నాడు అమావాస్య కావడంతో.. ఆ తర్వాతి రోజు, లేదంటే మరునాడు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోయాలని నిర్ణయించింది. ఉద్యోగులకు పెండింగ్?లో ఉన్న డీఏలలో ఒకటి తక్షణమే రిలీజ్ ?చేసేందుకు మంత్రివర్గం గ్రీన్ ?సిగ్నల్ ఇచ్చింది. 317 జీవో విషయంలోనూ స్పౌజ్, హెల్త్, మ్యూచువల్? బదిలీలను వెంటనే అమలు చేసేందుకు ఆమోదం తెలిపింది.స్థానికత విషయంలో 317 జీవో, కొత్త రిక్రూట్?మెంట్??కు సంబంధించి 46 జీవోపై అసెంబ్లీలో చర్చించిన తరువాత తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించింది. అలాగే కులగణనకు సంబంధించిన ప్రశ్నావళికి కేబినెట్ ఆమోదం తెలిపింది. నవంబర్ 30లోగా కులగణన పూర్తి చేయాలని నిర్ణయించింది. వీటితో పాటు కొత్త రోడ్ల నిర్మాణానికి, మెట్రో రైలు రెండో దశ డీపీఆర్ కు, రిజర్వాయర్లలో పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.సీఎం రేవంత్?రెడ్డి అధ్యక్షతన శనివారం సెక్రటేరియెట్?లో కేబినెట్ మీటింగ్ జరిగింది. దాదాపు ఐదున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్? మీడియాకు వెల్లడించారు.

## మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు..!

### కళ్ల ముందు ప్రాణాలు పోతున్నా ఫోటోలు



**మన వార్త** మాయమైపోతున్నడమ్మా.. మనిషన్నవాడు.. మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు.. అని ఓ గేయ రచయిత రాసిన మాటలు అక్షర సత్యాలు అవుతున్నాయి. విజయనగరం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన గంగాధరరావు, తన తల్లి గోవిందమ్మ తో కలిసి గూడ్స్ షెడ్ ప్రాంతానికి ఆటోలో పని మీద వెళ్తున్నాడు. అలా వెళ్లే క్రమంలో వైఎస్ఆర్ జంక్షన్ వద్ద మార్గమధ్యలో చిన్న పని ఉందని ఆటో నుండి క్రిందకి దిగాడు. ఇంతలో అటుగా వస్తున్న లారీ గంగాధరరావును బలంగా ఢీకొట్టింది. దీంతో గంగాధరరావు తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ప్రమాదాన్ని గమనించిన తల్లి గోవిందమ్మ వెంటనే ఆటో దిగి పరుగు పరుగున కొడుకు వద్దకు చేరుకుంది. రక్తం మడుగులో పడి ఉన్న కొడుకును చూసి రోదిస్తూ వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేసింది. కొడుకు పరిస్థితి చూసిన తల్లి గుండెలవిసేలా రోధిస్తూ.నా కొడుకుని బతికించండి అంటూ రోదిస్తూనే ఉంది. అయినా ఒక్కరంటే ఒకరు కూడా మానవత్వం చూపించలేదు. అలా సుమారు అరగంటకు పైగా సమయం కావడంతో గంగాధరరావు రక్తం చాలా పోయింది.మధ్యాహ్నం సుమారు 12:45 కి ప్రమాదం జరిగితే గోవిందమ్మ అనేక అవస్థలు పడి అరగంట తరువాత 1:15 నిమిషాలకు చివరికి 108 సహాయంతో ఆసుపత్రికి తరలించింది. అప్పటికే గంగాధరరావు ప్రాణాలు వదిలాడు. ప్రమాదం జరిగిన తరువాత ఆలస్యం కావడం వల్ల గంగాధరరావు చనిపోయాడని వైద్యులు తెలిపారు. అయితే ప్రమాదం జరిగిన ఘటన నుండి కేవలం ఐదు నిమిషాల వ్యవధిలో ప్రభుత్వ ఆసుపత్రి, కార్పొరేట్ వైద్యశాలలు ఉన్నాయి. ఘటన జరగగానే ఎవరైనా సహాయం చేసి ఆసుపత్రికి తరలించి ఉంటే గంగాధరరావు ప్రాణాలు కాపాడగలిగేవారు. ప్రస్తుతం కుమారుడి మృతి పై గోవిందమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి ..

### రూ. 35 లక్షలు కాజేసిన బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్




**మన వార్త** ప్రభుత్వరంగ సంస్థలో తమ డబ్బులు సేఫ్‌గా ఉంటాయని భావించి డిపాజిట్ చేసిన ఖాతాదారులకు ఓ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ షాక్ ఇచ్చింది. ఫేక్ అకౌంట్లు సృష్టించి, నకిలీ పాస్‌పుస్తకాలు ఇస్తూ రూ. 35 లక్షలు కాజేసింది. తాను దాచుకున్న డబ్బులు ఇవ్వాలని ఓ వ్యక్తి ఇటీవల పోస్ట్‌ఆఫీస్‌కు వెళ్లి అడగడంతో అసలు విషయం బయటపడింది. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామంలో వెలుగుచూసింది. గ్రామ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మెండె హేమ ప్రజల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయిస్తోంది. ఈ క్రమంలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు వచ్చిన వారికి ఫేక్ అకౌంట్ నంబర్లు రాస్తూ, నకిలీ పాస్ పుస్తకాలు ఇస్తోంది. గతంలో డబ్బులు డిపాజిట్ చేసిన ఓ వ్యక్తి ఇటీవల పోస్ట్ ఆఫీస్‌కు వచ్చి తన డబ్బులు డ్రా చేసుకుంటానని చెప్పడంతో రేపు.. మాపు అంటూ తిప్పించుకుంది. దీంతో సదరు ఖాతాదారుడు సమీపంలోని సెంటనరీ కాలనీ పోస్ట్‌ఆఫీస్‌కు వెళ్లి ఎంక్వైరీ చేయగా అతడికి ఇచ్చిన నంబర్‌పై అసలు అకౌంటే లేదని తేలింది. ఈ విషయాన్ని సెంటినరీ కాలనీ పోస్ట్‌మాస్టర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పెద్దపల్లి ఇన్‌చార్జి ఐపీవో మోహన్ శనివారం బేగంపేట బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించి పాస్ పుస్తకాలను తనిఖీ చేశారు. ఈ టైంలో గ్రామానికి చెందిన సుమారు 300 మంది ఖాతాదారులు పోస్ట్ ఆఫీస్ వద్దకు వచ్చి తమ పాస్‌బుక్? చూపించారు. ఇందులో38 పాస్‌బుక్స్ నకిలీవని గుర్తించారు. సోమవారం మరోసారి ఎంక్వైరీ చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆఫీసర్లు తెలిపారు. మరో వైపు ప్రభుత్వ సంస్థలో అక్రమాలు జరిగే అవకాశం ఉందని డిపాజిట్లు చేశామని, ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని, మా డబ్బులు ఎవరు ఇస్తారంటూ ఖాతాదారులు సెంటినరీ కాలనీ పోస్ట్ ఆఫీస్ వద్ద ఆందోళనకు దిగారు. బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌పై చర్యలు తీసుకొని, డిపాజిట్‌దారులకు న్యాయం జరిగేలా చూస్తామని పోస్ట్‌మాస్టర్, విచారణ అధికారి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## జిల్లా మొత్తం సుడా పరిధిలోకే




**మన వార్త** సిద్దిపేట మున్సిపాలిటీతో పాటు 26 గ్రామాలకే పరిమితమైన సిద్దిపేట అర్బన్ డెవలప్‌మెంట్‌అథారిటీ (సుడా)ని జిల్లా మొత్తం విస్తరించారు.ప్రభుత్వ ఉత్తర్వులతో జిల్లాలోని 514 గ్రామాలు సుడా పరిధిలోకి వచ్చాయి. 2017 లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుడా ఏర్పాటు కాగా 2018లో చైర్మన్ తోపాటు పాలక మండలిని ఏర్పాటు చేశారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని 11 గ్రామాలు, రూరల్ మండలంలోని 8 గ్రామాలతో పాటు చిన్నకోడూరు, కొండపాక మండలాలకు చెందిన 8 గ్రామాలను కలుపుతూ సుడాను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం దీన్ని విస్తరించడంతో జిల్లా మొత్తం సుడా పరిధిలోకి వచ్చినట్టయింది. 2014 లో గజ్వేల్ నుంచి కేసీఆర్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గజ్వేల్ ఏరియా డెవలప్‌మెంట్‌అథారిటీ (గడా)ని ఏర్పాటు చేశారు. గతేడాది జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో గడాను రద్దు చేసింది. సుడా విస్తరణతో సిద్దిపేటతోపాటు దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ మున్సిపాల్టీలతో పాటు జిల్లాలోని మొత్తం గ్రామాలు దీని పరిధిలోకి వచ్చాయి.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## కానిస్టేబుళ్లపై తక్షణమే సస్పెన్షన్ ఎత్తివేయాలి



**మన వార్త** బెటాలియన్ కానిస్టేబుళ్లపై సస్పెన్షన్‌ను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఇప్పటికే ఉన్న నిబంధనలను ఆకస్మికంగా సవరించినప్పుడు, తెలంగాణ స్పెషల్ పోలీసుల నిజమైన అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోనప్పుడు, ఆందోళనకు గురైన వారి కుటుంబ సభ్యులను సహచర పోలీసులే అరెస్ట్ చేసినప్పుడు, పోలీసులు ఏమి చేయాలని ప్రశ్నించారు.మానవతా దృక్పథంతో వారి సస్పెన్షన్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఈమేరకు డిజీపీ జితేందర్‌ను హరీశ్ రావు కోరారు.గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని బెటాలియన్ పోలీసుల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు ఆందోళనలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే శనివారం బెటాలియన్లలో ఆందోళనలు నిర్వహించిన కానిస్టేబుళ్లపై ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు తీసుకున్నది. క్షమశిక్షణా రాహిత్యంగా పరిగణిస్తూ 39 మంది కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలో వారిపై సస్పెన్షన్ ఎత్తివేసి తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని హరీశ్ రావు డీజీపీని కోరారు. మరోవైపు కానిస్టేబుళ్ల సస్పెన్షన్‌పై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు.

## ఖాళీ స్థలంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు..



**జమ్మికుంట, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి):**
పట్టణంలోని పలుచోట్ల ఇల్ల మధ్య ఖాళీ స్థలాలు అధికంగా ఉన్నాయి. స్థల యజమానులు పట్టించుకోకపోవడం తో పిచ్చి మొక్కలు పెరిగాయి. పాత రిలయన్స్ పెట్రోల్ బంక్ ఖాళీ స్థలంతో పాటు పలు చోట్ల ఇండ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు పెరిగి ఆపరిశుభ్రంగా ఉండడంతో పందులు సంచరిస్తున్నాయి. సాయంత్రం కాగానే కీటకాలు, దోమలు వస్తుండడంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అపరిశుభ్రంగా తయారైన ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకోవాలని, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు,స్థానికులు కోరుతున్నారు.

## బిసి కుల గణన పై బీజేపీ వైఖరి వెల్లడించాలి..



**–బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్...**


**కరీంనగర్, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి ):**
తెలంగాణ రాష్ట్ర తరహాలోనే ఇక దేశవ్యాప్తంగా కూడా జాతి గణనలో బీసీ కులగణను చేపట్టాలని బీసీ కులగణనపై బిజెపి ప్రభుత్వం తమ వైఖరిని వెల్లడించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు. బీసీ కులగణన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ ఇప్పుడు పూర్తిగా విస్మరించిందన్నారు. జాతి జనగణలో కులగనను చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచాలన్నారు . సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను తీసుకువచ్చిందే బిజెపి ప్రభుత్వం అని అన్నారు. ఈ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ మూలంగా బీసీ విద్యార్థులకు మెరిట్ ఉన్నప్పటికీ ఎక్కువ మార్కులు పొందినప్పటికీ ఉద్యోగ అవకాశాలు రాలేదు కానీ ఈడబ్ల్యూఎస్ వర్గాలకు పరీక్ష రాస్తే మాత్రం ఉద్యోగాలు వస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టబోయే జాతి గణనలో బీసీ కుల గణన చేపట్టాలని లేనిపక్షంలో త్వరలో జరగబోయే మహారాష్ట్ర మరియు ఝార?ండ్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా తక్షణమే బీసీ కుల గణన చేపట్టాలని,మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో 5 , 6 తేదీల్లో వేలాది మందితో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి ఢిల్లీలోని ఎర్రకోట ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ ఓ సి అందచేత



**కమలాపూర్ అక్టోబర్ 27(మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )**
కమలాపూర్ మండల పరిధిలోని మరిపెల్లి గూడెం గ్రామానికి చెందిన తోట సంధ్యారాణి అనారోగ్యం తో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరి వైద్యం చేపించుకుంటున్న తన ఆరోగ్య స్థితిగతుల గురించి తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు స్పందించి రెండు లక్షల యాభై వేల రూపాయల.ఎల్ ఓ సిని బాధిత మహిళా భర్త రాజుకు అందచేయటం జరిగింది ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు కానీ నియోజకవర్గ ప్రజలు ఎవరు ఆపదలో ఉన్న ఆదుకుంటానని స్థానిక నాయకులు ప్రజలను ఆదుకునేందుకు అవసరమైన సమాచారాన్ని త్వరగా అందివ్వాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ మాజి అధ్యక్షులు చరణ్ పటేల్ కెత్తే రవి కెత్తే విజేందర్ బిక్షపతి కడారి వెంకటేష్ రాజు సురేందర్ సుభాష్ యుగేందర్ తదితరులు పాల్గొన్నారు

## బసవన్న గుట్ట మీద శివునికి రక్షణేది..



**పురావస్తు శాఖ అధికారులు సందర్శించాలని గ్రామస్తుల వేడుకోలు...**

**శంకరపట్నం,అక్టోబర్ 27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని బసవన్న గుట్ట మీద పురాతన కాలం నాటి రెండు శివలింగాలు, ఒక నందీశ్వరుడు,ఒక గణపతి విగ్రహాలు,నీటి గుండం ఉన్నాయి. ఇక్కడ మొలంగూర్,మక్త ఈ రెండు గ్రామాల ప్రజలు నిత్యం కొబ్బరికాయల కొడుతూ పూజలు నిర్వహిస్తుంటారు. ఈ శివలింగం వద్ద మొక్కుకుంటే కోరిన కోరికలు తీరుతాయని ఆ గ్రామాల ప్రజలకు మంచి నమ్మకం ఉంది. ఐతే కొందరు గుర్తు తెలియని దుండగులు గతంలో నందీశ్వరుని ముక్కు, గణపతి విగ్రహం భుజం మరియు శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ దేవుళ్ళ కాడికి వెళ్లాలంటే దారి సరిగ్గా లేకున్నా ఈ రెండు గ్రామాల ప్రజలు అక్కడికి వెళ్లి నిత్యం పూజలు చేస్తుంటారు. ఇప్పుడు ఇదే దేవుని గుట్టకు గ్రానైట్ తవ్వకాలు చేపడుతున్నారు. గత 20 సంవత్సరాల క్రితం ఇవే దేవుని విగ్రహాల వద్ద గ్రానైట్ తవ్వకాలు చేపడుతున్న క్రమంలో ఓ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. వెంటనే గ్రానైట్ క్వారీ పనులు నిలిపివేశారు. ఇప్పుడు మళ్ళీ అదే గుట్టకు ఇంకోవైపు గ్రానైట్ తవ్వకాలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పురాతన చరిత్ర కలిగిన బసవన్న గుట్ట మీద ఉన్న విగ్రహాలను రక్షించవలసిన అవసరం ఎంతైనా ఉందని వెంటనే పురావస్తు శాఖ అధికారులు బసవన్న గుట్టను సందర్శించి గ్రానైట్ తవ్వకాలు చేపడుతున్న గ్రానైట్ వ్యాపారిపై చర్యలు తీసుకొని ఈ దేవుని గుట్టను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగి సగ్గు దీలిప్ కు పదోన్నతి



**వేములవాడ, అక్టోబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న సగ్గు దిలీప్ నకు ఈ రోజు ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి కల్పించు ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రావణ ,అశోక్ లు పర్యవేక్షకులు విజయ్ కుమార్ ,సీనియర్ అసిస్టెంట్లు పురాణం వంశీ,మందస్వామి, కూరగాయల శ్రీనివాస్ ,నరేష్లు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యం..



**–రుద్రవరంలో ఉచితంగా 80 వేల చేప పిల్లల విడుదలకు శ్రీకారం..**

**వేములవాడ, అక్టోబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో మిడ్ మానేరు పరిధిలోని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంలో,ఉచితంగా 80 వేల చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులకు 100% సబ్సిడీతో ఉచిత చేప బిల్లులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంల నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నెల 4వ తేదీన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఎల్ఎండిలో చేప పిల్లల్ని విడుదల చేశారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 53 కోట్ల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. చేపలను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికులకు ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. మిడ్ మానేరు జలాశ పరిధిలోని రుద్రావరం గ్రామంలో గతంలో కేజీ కల్చర్ చేప పిల్లల పెంపకంపై అవగాహన కల్పించాం. మత్స్యకారులు ముందుకు వస్తే సబ్సిడీ ద్వారా కేజీ కల్చర్ చేపల యూనిట్ మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉ ందని పేర్కొన్నారు.. దానికి సరిపడా మార్కెటింగ్ అవకాశాలను కూడా కల్పిస్తామని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మిక ధార్మిక క్షేత్రంగా విరజిల్లుతుందని అన్నారు. మన ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఇప్పటికే వేములవాడలో 50 కోట్లతో యారన్ డిపో, రాజన్న ఆలయ అభివృద్ధికి 50 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. మత్స్యకారులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోనికి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. జిల్లా లోని 8642 మత్స్య కార్మిక కుటుంబాలకు చేతినిండా పని, ఆర్థికంగా ప్రగతిలోకి తీసుకువచ్చేందుకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో మిడ్ మానేరులో మొత్తం 14 లక్షల పైచిలుకు చేప పిల్లలను విడుదల చేయనున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా మొదటి విడుతలో 80 వేల చేప పిల్లలను ఈ రోజు విడుదల చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి, అర్బన్ తాసిల్దార్ మహేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్ లో మిగిలిన కూరగాయలను అవులకు ఆహారంగా పంపిణీ..



**వేములవాడ, అక్టోబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా రైతు బజార్ లో మిగిలిన కూరగాయలను సేకరించి ఆదివారం సిరిసిల్ల జిల్లాలో వున్నటువంటి కపిల గోశాలలో అవులకు ఆహారంగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొలపురం నర్సయ్య, అన్నవేని పర్షరాములు యాదవ్, జాగిరి వేణుగోపాల్ గౌడ్, బీనవేణి శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. –

## శ్రీ నల్ల పోచమ్మ తల్లీ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,27,(మన వార్త) ప్రతినిధి బబికాంత్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని సాయి బాబా నగర్ పుష్ప గిరి బస్తి శ్రీ నల్ల పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని అమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయారారోగ్యాలతో ,సుఖ: సంతోషాలతో ఉండాలని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు సొమ్మనగారి శ్రీధర్ రెడ్డి ,విజయ్ భాస్కర్ రెడ్డి ,రాజు చర్య ,సిద్దనోల సంజీవ రెడ్డి మధుసూదన్ రెడ్డి ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి. సెక్రటరీ శ్రీనివాస్ ,గౌ అధ్యక్షులు జైపాల్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ ఆధ్వర్యంలో గ్రూప్ వన్ అభ్యర్థులను కలిసిన ఎంపీ ఈటెల రాజేందర్.



**తెలంగాణస్టేట్ఇన్చార్జి, భాస్కర్ చారి,అక్టోబర్ 27,మనవార్త,ఘట్కేసర్.**
మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలంలో గ్రూప్ వన్ అభ్యర్థులకు7 రోజుల పాటు 160 మంది అభ్యర్థులకు వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి,బోజనాల ప్రాంగణాన్ని సందర్శించిన మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి సమస్యపై తనదైన రీతిలో చేయుతననిందించే వారు బహు అరుదుగా ఉంటారు,ఆ అరుదైన వ్యక్తుల్లో వైఎస్ఆర్ ఒకడుగా చరిత్రలో నిలిచిపోతాడు. రాష్ట్ర అత్యున్నత ఉద్యోగాలు గ్రూపు 1 కొరకు జరుగుతున్న ఉద్యోగార్థులకు అండగా భోజనం మరియు వసతి కల్పిస్తున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి కి ధన్యవాదాలు. పుష్కర కాలం తరువాత జరుగుతున్న ఉద్యోగ పరీక్షలకు లైబ్రరీల్లో, హాస్టళ్లలో పుస్తకాలతో కుస్తీ పట్టిన వారు ఒక వేళ ఉద్యోగాలకు ఎంపిక కాకపోయినప్పటికీ తమ విద్యను, తెలివితేటలను ఉద్యోగాల కల్పనలు చేసే స్థాయికి ఎదగాలి. ఉద్యోగాలు సాధించిన వారు పరిపాలనలో ప్రజల ఉన్నతి కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంలో ఆయా అభ్యర్థులకు వైఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా స్టడి మెటీరియల్ ను అందించడం జరిగింది.

## పోలీస్ హెడ్ క్వాటర్స్ లో ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం




**–పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు,చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా నమోదు చేయాలి...**

**–పోలీస్ స్టేషన్ రైటర్లకు క్రైమ్ సీన్లో తీసుకోవాల్సిన చర్యల పై ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం...**

**–జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్...**

**వేములవాడ, అక్టోబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
నమోదు అయిన ప్రతి కేసులలో పిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్,ఛార్జ్ షీట్ వరకు ఏ విధంగా చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి,నేర స్థలంలో సాక్ష్యాలు ఎలా సేకరించాలి,పంచనామా ఎలా చేయాలి, మొదలగు అంశాలపై జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్ లో రైటర్స్ కి ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఈ రోజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ప్రారంభించి దిశ నిర్దేశం చేసిన ఎస్పీ. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. నేర చేదన లో సాక్షదారాలు సేకరించడం కీలకమని సాక్షాల వల్ల నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చని తెలిపారు. పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేసి కోర్టులలో నిందుతులకు శిక్షలు పడే విధముగా కృషి చేయాలని అన్నారు. ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సహజసిద్ధంగా ఏర్పాటు చేసిన నేరస్థలలు(హత్య సందర్భం,ఆత్మహత్య సందర్భం,నీటిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సందర్భం,విషము తాగి చనిపోయిన సందర్భం , కరెంటు షాకుతో చనిపోయిన సందర్భం , పాము కాటుతో చనిపోయిన సందర్భం.) సందర్శించిన సమయంలో సాక్షాదారలు ఏ విధముగా సేకరించాలి, శవ పంచనామా ఎలా చేయాలి, నేర స్థలంలో ఏ వస్తువులు స్వాధీన చేసుకోవాలి,నేర స్థలంలో ఏ ఏ విషయాలు గమనించాలి, సాక్షుల వాంగ్మూలం ఏవిధంగా నమోదు చేయాలి,ఫోరెన్సిక్ లైబరేటరీకి ఎం ఎం పంపించాలి అనే అంశాలపై జిల్లా ఎస్పీ గారు సహజ సిద్ధంగా ఏర్పాటు చేసిన క్రైమ్ సీన్ లో రైటర్స్ ప్రత్యేక శిక్షణ ఇప్పించ్చారుపై ఫొటోస్ సహజ సిద్ధంగా ఏర్పాటు చేసిన క్రైమ్ సీన్స్ గమనించగలరు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీసీఆర్బీ సి.ఐ శ్రీనివాస్, పిసిఆర్ సి.ఐ మధుకర్, డీసీఆర్బీ ఎస్.ఐ జ్యోతి, పోలీస్ స్టేషన్ల రైటర్స్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం



**గజ్వేల్ అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, గజ్వేల్ మండల ఆర్యవైశ్య యువజన అధ్యక్షుడు నేతి గౌరీశంకర్, ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీకి అభినందనలు తెలిపి ఆర్యవైశ్యుల హక్కుల సాధన కోసం నూతన కమిటీ కృషి చేయాలని సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మెట్ రాములు, గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ ఉపాధ్యక్షుడు మల్యాల వెంకటేశం ప్రధాన కార్యదర్శి సూర్య ఆంజనేయులు కోశాధికారి వెంకటేశం ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్, కోశాధికారి కొమరవెల్లి రమేష్,నాయకులు తేరాల రాజు, ప్రసాద్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో ఈఓ కె.వినోద్ రెడ్డి ఆకస్మిక తనిఖీ



**వేములవాడ, అక్టోబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**ఆదివారం సెలవు దినం అయినందున రాజన్న ఆలయంనకు భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో సుమారు గా 40 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ ఈఓ రాజన్న ఆలయ కళ్యాణకట్ట ,ప్రసాదాల విక్రయశాల ,ముఖ్యఅలయం మరియు నిత్యకల్యాణ మండపం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కల్యాణ కట్ట లోని నాయి బ్రహ్మణలు భక్తుల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.లడ్డు పులిహోర ప్రసాదాల తయారీ లో శుచి శుభ్రత పాటించాలని ప్రసాదాల నాణ్యతను విధిగా పరిశీలించాలని సంబంధిత ఉద్యోగులకు సూచించారు.ఆలయ ప్రాంగణంలో పారిశుద్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సానిటరీ ఇంచార్జి లకు తెలిపినారువీరి వెంట ఆలయ ఈ ఈ రాజేష్ ,ఏ ఈ ఓ శ్రవణ్ ,డీఈ మహిపల్ రెడ్డి, పర్యవేక్షకులు తిరుపతిరావు ఉన్నారు.

## మహబూబ్ నగర్ అభివృద్ధి కి సహకరిస్తా సియం



**-పాలమూరు విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్ కాలేజ్ మరియు లా కళాశాల లకు క్యాబినెట్ ఆమోదం..**

**-ముఖ్యమంత్రి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యేలు..**

**-మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ను ప్రత్యేకంగా అభినందించిన ముఖ్యమంత్రి..**

**మహబూబ్ నగర్. అక్టోబర్ 27. (మన వార్త ప్రతినిధి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరువ తో పాలమూరు విశ్వవిద్యాలయం లో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఇంజనీరింగ్ మరియు లా కళాశాల కు నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అనుమతి లభించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ని వారి నివాసంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో కలిసి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ కార్యక్రమం లోని నవరత్నాలు గురించి ముఖ్యమంత్రి కి వివరించారు. ప్రభుత్వ కళాశాలలో చదివే 200 మంది పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఉచితంగా నీట్ మరియు ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ కోసం శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను ముఖ్యమం

## సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు ఆసరా :కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సిఎంఆర్ఎఫ్ పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలికొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.166 మంది లబ్దిదారులకు రూ.61.65లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేద కుటుంబాలకు వరమని, ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని 166 మంది సిఎంఆర్ఎఫ్ పథకం క్రింద రెండో దఫా మంజూరైన చెక్కులను శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గత ప్రభుత్వం విధించిన రూ.60వేల కటాఫ్ నిబంధనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడం వల్ల పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ నిబంధనను సడలించాలని కోరారు. అత్యవసర పరిస్థితిలో వైద్యంకోసం పేదలు వెచ్చించి ప్రతి పైసా ప్రభుత్వం తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేస్తే పేదలు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి నష్టపోయోపరిస్థితి ఉండదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం పేదలకు అందేలా చొరవ తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, ఎస్ కె ఫేహీమ్, పొలమురి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు భట్టు మురళీ కౌన్సిలర్లు, నాయకులు నునవాత్ గోవిందు, గోపాల్ రావు, బోయిన విజయకుమార్, దుర్గ, సత్యనారాయణ చారి, మురళి, లక్ష్మీనారాయణ, సపవట్ రవి ఖయుమ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలలో పాల్గొన్న ఎన్ సీ సంతోష్




**గజ్వేల్ అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలను ఆదివారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బాచుపల్లిలోని, కాసాని కబడ్డీ అకాడమీలో నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికలలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎన్ సీ సంతోష్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివ కుమార్ పాల్గొన్నారు ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా కుంటనోళ్ల శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్సీ సంతోష్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలలో సిద్దిపేట జిల్లా కమిటీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శికి రాష్ట్ర కార్యవర్గంలో చోటు దెక్కడం సిద్దిపేట జిల్లాకు గర్వకారణం అని అన్నారు, కబడ్డీ క్రిడాకాలను ప్రోత్సహిస్తూ అనేక జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో బాధ్యత వహిస్తూ మరియు రాష్ట్ర కబడ్డీ కార్యవర్గానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అనేక మంది కబడ్డీ క్రిడాకారులకు చేదోడువాదోడుగా సేవలందిస్తున్నందుకు గాను తగిన గుర్తింపు తెచ్చుకున్నారని అందుకు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా కుంటనోళ్ళ శివ కుమార్ ని 33 జిల్లాల రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఇది సిద్దిపేట జిల్లా గడ్డకు గర్వకారణం అని తెలిపారు ఎన్నికైన వెంటనే సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా సంయుక్త కార్యదర్శులు కార్యవర్గం , జిల్లా వివిధ కబడ్డీ క్లబ్ ల నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరియు ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్,,ఆల్ ఇండియా స్పోర్ట్స్ కోడ్ నియమం నిబంధనలకు వారి వయ్యస్సు పైబడటంతో ఈ రోజు జరిగిన ఎన్నికలలో వారి స్థానాలలో నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర కమిటీ అసోసియేషన్ అధ్యక్షులుగా కాసాని వీరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మద్ది మహేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, కోశాధికారిగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎన్నికయ్యారు.

## సిపిఎం సిద్దిపేట జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్‌గా చుక్కా రాములు




**గజ్వేల్ అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా మూడో మహాసభలు డిసెంబర్ 1 2 తేదీల్లో గజ్వేల్ పట్టణంలో నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు అన్నారు గజ్వేల్ పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘం సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎర్రజెండా దేశవ్యాప్తంగా భూ ఉద్యమాలు రైతాంగ పోరాటాలు కార్మిక పోరాటాల నిర్వహించిందని తెలిపారు వీర తెలంగాణ విప్లవ స్థాయిలో పోరాటం తెలంగాణ లో నిర్వహించిందని కేరళలో ఉన్న ప్రవాయిలార్ పోరాటం బెంగాల్లో తెబాగ పోరాటం నిర్వహించి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టిందని అన్నారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాల భూమి పంచడం జరిగిందని వెట్టి చాకిరి విముక్తి కావడం జరిగిందని అన్నారు అంతర్జాతీయంగా సోషలిస్టు రష్యా ఉన్న రోజులు అమెరికా కన్నా మెరుగైన వసతులు కల్పించిందని ప్రత్యామ్నాయంగా ఉన్నదని నేడు అమెరికాకు దీటుగా చైనా రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని అన్నారు ఫ్రాన్స్ లో కమ్యూనిస్టు బలం పెరిగిందని శ్రీలంకలో మార్క్సిస్ట్ మేధావి అధ్యక్షుడయ్యారని అన్నారు అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీ బలంగా విస్తరిస్తుందని అన్నారు దేశంలో అన్ని రాష్ట్రాల్లో సిపిఎం పార్టీ బలంగా ఉందని ప్రజా ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు దేశంలో జరిగిన రైతాంగం పోరాటంకు వెన్నుదన్నుగా సిపిఎం నిలబడిందని పోరాట ఫలితంగా రైతు వ్యతిరేక చట్టాలు వెనక్కు తీసుకోవడం జరిగిందని ప్రజలకు క్షమాపణ చెప్పారని అన్నారు.కార్మిక సమ్మెలు పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక వర్గం కు రక్షణగా నిలబడిందని తెలిపారు ప్రభుత్వ రంగం రక్షణ కోసం ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని కార్మికుల ఉద్యోగులకు రైతులకు వ్యవసాయ కార్మికులకు అండగా ఎర్రజెండా నిలబడిందని తెలిపారు సిద్దిపేట జిల్లాలో మల్లన్న సాగర్ ముంపు బాధితుల కోసం యాత్రలు నిర్వహించి గ్రామసభలు పెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్య కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలస్వామి శశిధర్ భాస్కర్ సత్తిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు శారద మావో రవి యాదగిరి శిరీష కృష్ణారెడ్డి సిపిఎం గజ్వేల్ నాయకులు రంగారెడ్డి బండ్ల స్వామి వెంకట చారి కనుకయ్య మహేందర్ రెడ్డి ప్రవీణు స్వామి తదితరులు పాల్గొన్నారు

## జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ గా మార్చండి



**- కొల్లూరు, జడ్చర్ల రూరల్ నీ మండలాలుగా ఏర్పాటు చేయండి.**

**- సీఎం రేవంత్ ను కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.**

**- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.**

**జడ్చర్ల, అక్టోబర్ 27:** జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ గా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు సీఎం ను కలిసిన అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడారు. బాలానగర్ ను మున్సిపాలిటీ గా మార్చాలని కూడా కోరారు. అలాగే నవాబ్ పేట్ మండలంలోని కొల్లూరు గ్రామాన్ని మరియు జడ్చర్ల మండలంలోని జడ్చర్ల రూరల్ నీ మండల్ గా ఏర్పాటు చేయాలని కోరారు.సీఎం ను కలిసిన అనిరుధ్ ముఖ్యంగా జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ డివిజన్ కావడానికి అన్ని అర్హతలు జడ్చర్ల కు ఉన్నాయని తెలిపారు. దీనివల్ల జడ్చర్ల ప్రాంతంలో భూ సమస్యలు పరిష్కరించడానికి, వందల కోట్ల విలువైన గైరాన్, భూదాన్ ప్రభుత్వ భూములను కాపాడుకోవడానికి అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో వస్తున్న సాగు నీటి ప్రాజెక్టులను గురించి ప్రస్తావించారు. జడ్చర్ల కు రైలు, రోడ్డు వసతులు ఉన్నాయని, 44 వ నంబర్, 167 వ నంబర్ జాతీయ రహదారులు జడ్చర్ల మీదుగానే వెళ్తున్నాయని, స్థానిక స్థానికేతరులు జనాభా 4.5 లక్షల వరకూ ఉందని తెలిపారు.ఈ విషయం గా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, అయితే రాష్ట్రంలో కొత్త గా ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ డివిజన్లు, మండలాలను గురించి ఒక అధికారిక కమిటీ వేస్తామని, ఆ కమిటీ పరిశీలించి నివేదిక ఇచ్చిన అనంతరం ఈ విషయం గా నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడించారు.అదేవిధంగా జాతీయ రహదారిపై ఉన్న బాలానగర్ ను మున్సిపాలిటీ గా మార్చాలని కూడా సీఎం ను అనిరుధ్ రెడ్డి కోరారు. దీనివల్ల బాలానగర్ తో పాటుగా దాని చుట్టూ ఉండే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ ప్రాంతం లోని బాలానగర్, నందారం,గుండేడ్, పెద్దాయపల్లి, గౌతాపూర్ గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన సీఎం ఈ వ్యవహారాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని తెలిపారు.

## గోరంటాల గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గంభీరావుపేట మండల ,అక్టోబర్ 27 మన వార్త ప్రతినిధి**

గొరంటాల గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, ప్రారంభించారు,ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు, ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లకు రైతులు వడ్లను అమ్ముకొని సరైన మద్దతు ధరలు పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు, తూకం విషయంలో ఒక బస్తాకు 40 కిలోల 600 గ్రాములు తూకం మాత్రమే ఉంటుందని అన్నారు,కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని రకాల వసతులు ఏర్పాట్లు ఉంటాయి మరియు సన్న వడ్లకు 500 రూపాయలు బోనసుగా మద్దతు ధరను రాష్ట్ర ప్రభుత్వం కల్పించారని వారు వివరించారు,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని రైతులను కొరారు, రైతు పండించిన వరి ధాన్యం చివరి ప్రతి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని రైతులకు భరోసా కల్పించారు, తూకం విషయంలో మోసాలు చేసిన వారికి కఠిన చర్యలు తప్పవని శ్రీమతి కొమిరిశెట్టి విజయ తిరుపతి ఘాటుగా హెచ్చరించారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రారాజుగా చేయడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా చైర్మన్ కొనియాడారు, గోరంటాల గ్రామంలో నూతనంగా వ్యవసాయ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లకు, పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు పిఏ సిఎస్ డైరెక్టర్లు ఎ ఏం సి డైరెక్టర్లు మరియు ఇతరులు ఘనంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ రామాంజ గౌడ్, పాక్స్ డైరెక్టర్లు రాగుల అంజిరెడ్డి, మల్యాల రాజ్వీర్, సెస్ చైర్మన్ గౌరీనేని నారాయణ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దొమ్మాట నరసయ్య, బీసీ సెల్ అధికార ప్రతినిధి పర్శహేన్మండ్లు జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిరి శెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి, పార్టీ సోషల్ మీడియా ( గౌరీ) శంకర్, ఏ ఎం సి డైరెక్టర్లు కొత్తపెల్లి బాల్ రెడ్డి కల్వకుంట్ల లక్ష్మణరావు ఎల్లరాజ్యం ఎడబోయిన ప్రభాకర్ కోటలింగం భూక్య విఠల్ జంగం పెల్లి గంగరాజు గౌడ్ బోండ్ల సత్తయ్య గెరుగంటి రాజనర్సు యండి అజాం, ఉప్పల కృష్ణమూర్తి వంగ రాజారాం రెడ్డి,లతొ పాటు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులు హమాలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం పాదయాత్ర




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు కొనసాగుతున్న మాలల మహా పాదయాత్ర ఆదివారం కొత్తగూడేనికి చేరుకొంది. ఈ పాదయాత్ర జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని పాలకేంద్రం నుంచి మొదలైన మాలల మహా పాదయాత్ర ఓల్డ్ డిపో, గణేష్ టెంపుల్, సూపర్ బజార్, బస్టాండ్ మీదుగా, పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు చేరుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం జెండా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విధానంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న విధానాలు మార్చుకోవాలని, దళితులకు రాజ్యాధికారం లేకుండా చేస్తున్నారని అన్నారు. మందకృష్ణ మాదిగ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక పావుగా మారి , అన్నదమ్ముల ఉన్న మాల మాదిగలను విచ్చిన్నం చేసే కుట్రలో భాగంగానే ఈ వర్గీకరణ జరిగిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలని, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం ఈ మాలల మహాపాదయాత్ర చేపట్టామని తెలిపారు.వర్గీకరణ అమలులో ఎక్కువగా నష్టపోయేది మాలలే ఈ వర్గీకరణ అమలుకు మరి ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునర్ పరిశీలించాలని కోరారు.అక్టోబర్ 25 నా భద్రాచలంలో ప్రారంభమైన పాదయాత్ర మొత్తం 16 జిల్లాలు 35నియోజవర్గాలు లో 1000 కిలోమీటర్లు 38 రోజులు కొనసాగుతున్న పాదయాత్ర, డిసెంబర్ 1తో హైదరాబాదులో ముగియనున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూల రవీందర్, నవతన్, సురేందర్, పరంజ్యోతి, శంకర్, రామారావు, శ్రీకాంత్, బడుగు శంకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా నలుగురికి గాయాలు

**శంకరపట్నం,అక్టోబర్ 27 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**



ఆటో బోల్తా పడి నలుగురికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మానకొండూర్ మండలం గట్టు దుద్దెనపల్లి కెనాల్ కాల్వ వద్ద కరీంనగర్ నుండి కేశవపట్నం వైపు వస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో డ్రైవర్ తో సహా నలుగురికి గాయాలయ్యాయి.తాడికల్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గడ్డి కుమార్ స్వామి(31) కాళ్లకు చేతులకు గాయాలవ్వగా మరో వ్యక్తి చింతగుట్ట గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాజా(35) ఎడమకాలకు గాయమైంది. అది చూసిన స్థానికులు 108 కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎన్టి సతీష్ రెడ్డి పైలెట్ కాజా ఖలీల్ ఉల్లా సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్ లో పథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

## బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్




**శాయంపేట మన వార్త (అక్టోబరు 27)** : శాయంపేట మీదుగా వరంగల్ కు బస్సు సర్వీసును ఆదివారం సాయంత్రం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాయంపేట బస్టాండ్ సెంటర్ లో పరకాల డిపో మేనేజర్, స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి టెంకాయ కొట్టి, జెండా ఊపి బస్సును ప్రారంభించారు.అనంతరం బస్సులో కూర్చొని, టిక్కెట్టు కొనుగోలు చేసి కొద్దిదూరం ప్రయాణం చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ...గత ఎనిమిదేళ్ళ క్రితం పరకాల నుండి శాయంపేట, ఆత్మకూరు, అక్కంపేట, పెద్దాపూర్ మొగిలిచర్ల, ఎనుమాముల మార్కెట్ మీదుగా వరంగల్ కు వెళ్ళే బస్సు రద్దు అయింది.దీంతో, వివిధ పనుల నిమిత్తం శాయంపేట మండల ప్రజలు ఎనుమాముల మార్కెట్, వరంగల్ కు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం మండల ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఈరోజు ఆ బస్సును ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## రాజన్న ఆలయ గోశాలను పరిశీలించిన ఈఓ కె .వినోద్ రెడ్డి..



**వేములవాడ, అక్టోబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న ఆలయ ఈఓ కె .వినోద్ రెడ్డి కట్ట కింద గోశాలను పరిశీలించారు కొత్తగా వచ్చిన 6 కోడెలను పరిశీలించారు కోడెల సమర్పించిన భక్తులతో ముచ్చటించగా తనకు కొడుకు పుడితే కోడెలను సమర్పిచుకొంటా మొక్కిన అని కొడుకు పుట్టిండు కాబట్టి మొక్కును తీర్చుకొంటున్న అని తెలియపర్చిండు అని పేర్కొన్నారు.కోడెలను సకాలం లో మేత ను వేయాలి మరియు శుభ్రంగా ఉంచాలని ఉద్యోగులకు సూచించారు. సోమవారం సందర్భంగా యాత్రికులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున నందీశ్వర ,లక్ష్మీ గణపతి ధర్మ శాలను మరియు అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరిశీలించారు.వారి వెంట ప్రోటోకాల్ మరియు గదుల విచారణ పర్యవేక్షకులు జి అశోక్ కుమార్, గోశాల ఇంచార్జ్ వి పరమేష్ ఉన్నారు.

## పేద ప్రజలకు అండగా కళ్యాణలక్ష్మి పథకం నిలుస్తుందన్న ఎమ్మెల్యే..



**శాయంపేట మన వార్త (అక్టోబరు 27)** శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 47 మంది కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.47,05,452/- విలువైన చెక్కులను అందజేసారు.అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణలక్ష్మి పథకం నిలుస్తుందని తెలిపారు.ఈ పథకం ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద, నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.27 మంది సీఎం రిలీఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేత శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 27 మంది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు.ఆ చెక్కుల మొత్తం విలువ రూ.7.54 లక్షలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల కుటుంబాలకు ఎంతో ఆసరా గా నిలుస్తుందని, అవసరమైన బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.

## ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి సిరిపురం శాఖ మహాసభల్లో రాష్ట్ర నాయకులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27 (మన వార్త ప్రతినిధి)**
సుజాతనగర్ శాఖ మహాసభలు అత్యంత ఉత్సాహపూర్తమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి ఇక మహాసభల కంటే ముందు అరుణ పతాకాన్ని సిపిఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కాసాని అయిలయ్య గారు. పతాకావిష్కరణ చేసినారు అనంతరం భారీ ర్యాలీగా వచ్చి మహాసభలు జరిగాయి ఈ యొక్క మహాసభలు నల్లగొపు పుల్లయ్య గారి అధ్యక్షతన మహాసభల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించి నటువంటి సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య గారు గారు మాట్లాడుతూ సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీని కార్పొరేషన్ చేయాలని ప్రతిపాదన సరైనది కాదని సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ సుజాతనగర్ మండలం ఇంకా గ్రామీణ వ్యవస్థ గానే ఉందని పట్టణ ప్రాంతంగా అభివృద్ధి చెందలేదని ఈ ప్రాంతంలో సుజాతనగర్ మండల కేంద్రంలోని సుమారు 1000 మంది వ్యవసాయ కూలీలు ఉన్నారని సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ తో పాటు నరసింహసాగర్ ప్రాంతంలో సుమారు 3000 మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని కొద్దిమంది ప్రయోజనాల కోసమే కార్పొరేషన్ ఉపయోగపడుతుందని ఈ కార్పొరేషన్ వల్ల ఇంటి పనులు పంపు బిల్లులు పెరిగే అవకాశం ఉందని ఇప్పుడున్న పరిస్థితుల్లో సుజాతనగర్ ప్రాంతానికి కార్పొరేషన్ స్థాయి లేదని కార్పొరేషన్ వలన అన్ని ధరలు పెరిగి పనులు పెరిగి సామాన్యుడికి పెనుబారంగా మారే అవకాశం.బచ్చలకూర్ శ్రీనివాస్ గండమల భాస్కర్ ఉడుగుల శ్రీకాంత్ బాలు వెంకటేశ్వర్లు వీర్ల సత్యం కోలాహలం శ్రీధర్ రాజు కొంపెల్లి అయిలయ్య. బెజవాడ సత్యం ఆకూనూరి పద్మ.కొండపల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వేములఘట్ గ్రామంలో కేజీ ,కేఎస్, జెండా ఆవిష్కరణ



**-ముంపు గ్రామాల కల్లు గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి**
**-ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి**
**-కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లిపాటి కనక గౌడ్**

**గజ్వేల్ అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం కేజీ ,కేఎస్ 67, వ వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములఘట్ గ్రామంల కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లిపాటి కనక గౌడ్ అధ్వర్యంలో ముఖ్య అతిథిగా, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిబండకింది అరుణ్,హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి. మెడికల్ బోర్డు విదానం తొలగించాలి. వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగినా వర్తింప జేయాలి బెల్టు షాపులను పూర్తిగా నిషేదించాలి. కల్లులోని పోషకాలను, ఔషద గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలి. కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్దవంతంగా నిర్వహించాలి. ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలి.తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలి వేతన గీత కార్మికులకు అసోషియేట్ మెంబర్షిప్ ఇవ్వాలి, కనీస వేతనాలు అమలు చేయాలి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి.ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కేజీ ,కేఎస్,జిల్లా సీనియర్ నాయకులు జిల్లా హన్మండ్లకాడి యాదగౌడ్ గ్రామ పెద్దలు మాజీ ఉప సర్పంచ్ పెద్ది బాలకిషన్ వంజరి నాగరాజు, దొడ్ల బిక్షపతి గౌడ్ దొడ్డ బాలకిషన్ గౌడ్ పల్లి పట్టి సందీప్ గౌడ్ వంగ స్వామి గౌడ్ గడ్డమీద రాజు గౌడ్ తిరుపతి గౌడ్ పల్లిపాటి అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు జయప్రదం చెయ్యండి సిపిఐ జిల్లా కార్యదర్శి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27 (మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ వేడుకలు జిల్లా మొత్తం ఘనంగా జరపాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు సిపిఐ జిల్లా కార్యదర్శి %ఎ% సాబీర్ పాషా విజ్ఞప్తి చేశారు.ఆదివారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు కంచెర్ల జమలయ్య అధ్యకతన జరిగింది ఈ సమావేశం లో పాల్గొన్న సాబీర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం లో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిన చరిత్ర ఘనమైనది అని ఏఐటీయూసీ లో లాల లజపతి రాయ్, నెహ్రూ, వివి గిరి, సుభాష్ ఛంద్ర బోస్, సరోజని దేవి, భగత్ సింగ్, డాంగే, ఇంద్ర జిత్ గుప్తా. బర్ధన్, గురుదస్ దాస్ గుప్తా. లాంటి గొప్ప వారు ఏఐటీయూసీ లో నాయకత్వం వహించారు అని అన్నారు.ఈ సమావేశం లో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31 న ఏర్పాటు జరిగిన తర్వాత కార్మికులు కు అనేక సంక్షేమ చట్టాలు,హక్కులు, సాధించిన ఏఐటీయూసీ 104 ఏళ్ళు పూర్తి చేసుకొని 105 ఏళ్ల ఆవిర్భావ వేడుకలు కు సిద్ధం అవుతుంది అని జిల్లా మొత్తం అన్ని కార్మిక అడ్డలు వద్ద జెండా ఆవిష్కరణ లు చెయ్యాలి అని కార్యకర్తలు కు విజ్ఞప్తి చేశారు.మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించిన 29 చట్టాలు ని 4 కోడ్ లుగా మార్చి హక్కులు లేకుండా యాజమాన్యం లకు తొత్తు లుగా చట్టాలు మార్పులు చేశారు అని ఆరోపించారు.ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కడారి వెంకటేశ్వర్లు, ఆర్ లక్ష్మి నారాయణ. సలిగంటి శ్రీనివాస్,వట్టికొండ మల్లికార్జుజన రావు. యూసుఫ్, గోనే మణి, విజయ లక్ష్మి, వి మల్లికార్జన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలి



**శంకరపట్నం,అక్టోబర్ 27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ, ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దేవునూరి అంకుస్,సీనియర్ ఉద్యమనాయకులు చెరుకు వేంకటేశంలు మాట్లాడుతూ,, గత ప్రభుత్వం ఉద్యమకారులను పక్కనపెట్టి వారి త్యాగాల పునాదుల పైన కుర్చీలు వేసి పది సంవత్సరాలు అధికారంలో ఉండి పాలించిన రోజులలో ఏనాడు ఉద్యమకారులను పట్టించుకోలేదన్నారు,అసలు ఉద్యమకారులు అనే పేరే లేకుండా కనుమరుగయ్యే సమయంలో ఉద్యమకారులను నిలబెట్టింది ఉద్యమకారుల ఫోరం మాత్రమే అన్నారు.గత కొద్ది సంవత్సరాల నుండి ఉద్యమకారుల తరుపున పోరాటం చేయడం ఫలితంగా గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను గుర్తించి వారి అంశాలను తమ మేనిఫెస్టోలో పొందుపరిచి 250 చదరపు గజాల భూమిని ఇస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల బంధువుగా మారినారని అదేవిధంగా వీలైనంత త్వరగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ఒక ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఆనాడు ఉద్యమ సమయంలో ఉద్యమ కళాకారుల సేవలు కూడా మరువలేనివి కావున, వారికి సంస్కృతిక సారధిలో 1000 ఉద్యోగాలు కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో 10% వాటా ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు కేటాయించాలని అన్నారు. ఉద్యమంలో అమరులైన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని,తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు, ఉద్యమ కళాకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు.ఉద్యమంలో పాల్గొన్న వృద్ధ ఉద్యమకారులకు, కళాకారులకు పెన్షన్స్ సౌకర్యాలు కల్పించాలని, తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర సాధకులుగా గుర్తించి వారిని గౌరవించాలన్నారు. వీటితోపాటు ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలపై త్వరగా స్పష్టమైన ప్రకటన చేయాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తిచేశారు.

# విద్యా వికాసాన్ని పంచుతున్న సరస్వతీ శిశు మందిరాలు



**-చదువులకే పరిమితం కాకుండా ధ్యానం, విజ్ఞానం వీటి ప్రత్యేకత**
**-అనుభవాలు విజయాలు సమీక్షించుకుంటూ చక్కటి ఫలితాలు సాధించాలి**
**-మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు**

**గజ్వేల్ అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సరస్వతీ శిశు మందిరాలు విద్యా వికాసాన్ని పంచుతూ సమాజంలో తమదైన ప్రత్యేకత చాటుకుంటున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ సరస్వతి శిశు మందిర్ లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం, అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబుతో కలిసి చేసిన అనంతర%శీ% ఆయన ప్రసంగించారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో తనదైన ముద్ర వేసుకుంటున్న సరస్వతి శిశు మందిరాలు సమాజంలో విద్యా యజ్ఞం లక్ష్యంగా, విద్యార్థుల అభ్యున్నతి, వికాసం, ప్రకాశంతో ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా తమదైన శైలిలో ప్రత్యేక శిక్షణ, నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్న సరస్వతి శిశు మందిరాలు భిన్నమైన పాత్ర పోషిస్తూ విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతూ జాతికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. మిగతా పాఠశాలలకు భిన్నంగా అడుగులు వేస్తున్న ఈ పాఠశాలలు జాతీయ భావాన్ని పెంపొందిస్తూడగా, ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా గజ్వేల్ సరస్వతి శిశు మందిర్ అభివృద్ధికి కృషి చేస్తున్న డాక్టర్ నరేష్ బాబును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్ రహీం, ప్రబంధకారిణి, అధ్యక్షులు డాక్టర్ పద్మజ్యోతి, కార్యదర్శి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, శిశు మందిర్ నిర్వాహకులు డాక్టర్ మీలా శ్రీధర్, దొంతి నరేష్, బిజెపి నాయకులు గురువారెడ్డి, నందన్ గౌడ్, పేర్ల శ్రీనివాస్, మనోహర్ యాదవ్, టీ సురేష్, కమ్మరి శీను, వేణు తదితరులు పాల్గొన్నారు.

## తాడు రాష్ట్ర అధ్యక్షుడి గృహ ప్రవేశంలో పాల్గొన్న ఆటో డ్రైవర్లులు



**హన్మకొండ అక్టోబర్ 27(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్)**:తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు న్యాయవాది గుడిమళ్ళ రవికుమార్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో తాడు ఆటో డ్రైవర్లు రవికుమార్ కి భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో జన్ను కిషన్,మేకల రవీందర్,ఇమ్మిడి శెట్టి రాజు,గౌని రాజు, నవీన్, వీరాస్వామి, అంజయ్య, సదానందం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలను జయప్రదం చేయండి...



**-భద్రాద్రి కొత్తగూడెం కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మోదుగు.జోగారావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27 (మన వార్త ప్రతినిధి)**
ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఓ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మోదుగు.జోగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రకాశియం స్టేడియంలో ఏర్పాటు చేసిన పురుషుల మరియు లేడీస్ కబడ్డీ పోటీలను జయప్రదం చేయాలని కబడ్డీ క్రీడా కారులను,అభిమానులను,శ్రేయోభిలాషులను కోరినారు. ఇలాంటి పుట్టినరోజు రోజులను మరెన్నో జరుపుకొని,పేద వర్గాలకు సేవ చేయాలని మంత్రివర్యులు శ్రీ పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.

# కోదండరాం సదస్సు ను విజయవంతం చేయండి



**జమ్మికుంట, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి ):**
నవంబర్ 3న, హుజురాబాద్ సిటీ సెంట్రల్ లో జరిగే 'పౌర సమాజంతో కోదండరాం మాటా ముచ్చట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజేఎస్, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ గా నియామకమై మొదటిసారిగా హుజురాబాద్ పట్టణానికి వస్తున్న సందర్భంగా టీజేఎస్, పౌర, ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పౌర సమాజం తో కోదండరాం మాటా ముచ్చట కార్యక్రమం నిర్వహిస్తుట్లు వారు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, మేధావులు, ఉద్యమ కారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ ముక్కెర రాజు, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు ఈశ్వర్ రెడ్డి,వేల్పుల రత్నం, మార్త రవీందర్, భీమోజు సదానందం, కొత్తూరి రమేష్, పాక సతీష్, వేల్పుల ప్రభాకర్, సొల్లు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు..



**హుజురాబాద్, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయకుమార్ (బ్రహ్మచారి) నిస్వార్థ ప్రజా సేవలు ఆదర్శప్రాయమని ప్రజాకవి రచయిత మానవ విలువల పరిరక్షణ సేవ సంస్థ జాతీయ అధ్యక్షులు నాగుల సత్యం గౌడ్ అన్నారు. పట్టణంలోని అవంతి కన్వెన్షన్ హాల్లో ఆదివారం ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో వడ్లూరి విజయ్ కుమార్ 57వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. అనంతరం మంచి మనసే దేవుడి మందిరం అనే కవిత జ్ఞాపకం అందజేసి, పట్టు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని పలు ప్రధాన ప్రాంతాలలో, పలు కార్యాలయలలో కూడా విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాకవి సత్యంగౌడ్ మాట్లాడుతూ.. హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గా విజయ్ కుమార్ తన హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, రాష్ట్రంలోనే మంచి గుర్తింపు పొందడన్నారు. హుజురాబాద్ ప్రజల మనసుల్లో మంచి వ్యక్తిగా ప్రజా సేవకుడిగా చోటు సంపాదించుకున్నాడన్నారు. ఎందరో పేదలకు సహకరిస్తూ, ఆపదలో ఉన్నవారికి ఎందరికో తన వంతు సహాయాన్ని చేసి సేవలోనే నాకు ఎంతో సంతృప్తిని ఇస్తుందన్న విజయ్ కుమార్ మంచి మనసుకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కట్కూరి మల్లారెడ్డి, గూడూరి కొండల్ రెడ్డి, కె బాపురావు, పొనగంటి శ్రావణ్ కుమార్, కోళ్ల రాజన్న, శ్రావణ్, సూర్య కిరణ్, చిట్టి కుమార్, ఇమ్రాన్, జడల సమ్మయ్య, మహేందర్ రెడ్డి, చందు, కోమల్ రెడ్డి, సాయిల రాజు, నవీన్, మనమయ సంఘం మాజీ అధ్యక్షుడు నందగిరి శ్రీనివాస్, కళాసాగర్, అశోక్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ రైడర్స్‌లో జోష్ నింపిన పోలీస్ కమిషనర్



**హన్మకొండ అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో పాటు, యువత చిన్నారులు వృద్దులు పోలీసులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఏ.జే పెడల్స్, ట్రై సిటి సైకిల్ రైడర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పచ్చ జెండా ఊపి ఈ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి హనుమకొండ చౌరస్తా, యం.జి.యం, మట్టేవాడ పోలీస్ పోలీస్ స్టేషన్ తిరిగి ఇదే మార్గం నుండి బాల సముద్రం, నక్కలగుట్ట మీదుగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తూ రైడర్స్ ను ఉత్సహపరిచారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీ పాల్గొన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావచ్చని, అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో అదనపు డిసిపి రవి, ఏసిపిలు జితేందర్ రెడ్డి, అనంతయ్య, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జే పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ రక్షణలో సైనికుల పాత్ర గొప్పది




**-మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు...**

**గజ్వేల్ అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్, దేశ రక్షణలో సైనికుల పాత్ర గొప్పదని మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్డు లో దొంతుల ప్రసాద్ గార్డెన్ వద్ద ఆజాద్ డిఫెన్స్ అకాడమీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఎంపీ రఘు నందన్ రావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ గ్రామీణ యువతను ప్రోత్సాహం అందిస్తున్న ఆజాద్ అకాడమీ చైర్మన్ నీల చంద్రం, సభ్యులను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం యువత ముందుకు రావాలన్నారు. యువత దేశాన్ని కాపాడడానికి ఆర్మీ, బీఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్ పంపించాలంటే కుటుంబ సభ్యులు భయపడుతున్నారని,తల్లిదండ్రులు భయపడకుండా యువత ఆర్మీలో చేర్పించాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణే ప్రథమ కర్తవ్యంగా భావించే సైనికులతో మనమంతా సురక్షితంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ నీల చంద్రం మాట్లాడుతూ ఎంపీ రఘునందన్ రావు ఇచ్చిన ధైర్యంతో ఈ అకాడమీ నెలకొల్పానన్నారు. నేను ఆర్మీ లో పని చేసినప్పుడు ఆయన వ్యాఖ్యలు తనకి ఎంతో స్ఫూర్తినిచ్చాయన్నారు. ఈ అకాడమీ నుండి ఇప్పటి వరకు 35 మంది యువత ను సైనికులుగా పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మాజీ సైనిక సంఘం అధ్యక్షులు సురేందర్ రెడ్డి, బిజెపి మెదక్ జిల్లా జోనల్ ఇంచార్జ్ నలగామ శ్రీనివాస్, బిజెపి నేతలు ఎల్లురామిరెడ్డి, పూదారి నందన్ గౌడ్, దారం గురువారెడ్డి, కమ్మరి శ్రీనివాస్, విభూషణ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే..



**-మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు..**

**జమ్మికుంట, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి):**
రానున్న రోజుల్లో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని మాజీ మంత్రి, బిజెపి రాష్ట్ర నాయకులు నేరెళ్ల ఆంజనేయులు అన్నారు. జమ్మికుంట పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ అనేక రకాల హామీలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు. అనతికాలంలోనే ప్రజల చేత చీదరించుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. గతంలో పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, అదోగతి పాలు చేసిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదని జోస్యం చెప్పారు. తెలంగాణలో బిజెపికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని దానికి అనుగుణంగా బిజెపి కార్యకర్తలు పనిచేసి పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేపించాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని తెలిపారు. జమ్మికుంట పట్టణంలో చేపట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,మరియు పట్టణ కమిటీని ఆంజనేయులు అభినందించారు. మాజీ మంత్రి వెంట, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు,పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, అప్పం మధు యాదవ్, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్ తదితరు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులుగా న్యాయవాది రాజు ఎన్నిక



**-జాతీయస్థాయిలో ప్రతిభ చాటుతున్న రాష్ట్ర ఆర్చరీ క్రీడాకారులు..**

**-గజ్వేల్ లో ఆర్చరీ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు చర్యలు...**

**గజ్వేల్ అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
తెలంగాణ రాష్ట్ర ఆర్చరీ ( విలువిద్య) అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది తలకొక్కుల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాసాబ్ ట్యాంక్ లోని ఆర్చరీ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం ఈ ఎన్నికలు నిర్వహించారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో ఆర్చరీ క్రీడలకు ఆయన అందించిన సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ మరోసారి అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే నాలుగు సార్లు ఆయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టి ఆర్చరీ క్రీడలను అభివృద్ధి చేయగా, జాతీయస్థాయిలో రాష్ట్ర క్రీడాకారులు ప్రతిభ చాటుతున్నారు. కాగా గజ్వేల్ ప్రాంతానికి చెందిన తలకొక్కుల రాజు ప్రముఖ న్యాయవాదిగా, టీవైఆర్ ఫౌండేషన్ సంస్థల చైర్మన్ గా వ్యవహరిస్తూ పేద విద్యార్థుల అభ్యున్నతి లక్ష్యంగా సేవలను విస్తృతం చేశారు. అయితే తనను రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తనపై మరింత బాధ్యత పెరిగిందని చైర్మన్ తలకొక్కుల రాజు పేర్కొన్నారు. కాగా రాష్ట్రంలో ఆర్చరీ క్రీడ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో యువతను ఆర్చరీ క్రీడల పట్ల ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. గతంలో జిల్లా వాలీబాల్ అధ్యక్షులుగా, రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులుగా, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేసిన రాజు క్రీడలతోపాటు పేద విద్యార్థుల అభ్యున్నతికి అన్ని రకాలుగా సేవలందిస్తుండడం విశేషం. కాగా రాష్ట్ర ఆర్చరీ ఉపాధ్యక్షులుగా పాలమూరు విశ్వవిద్యాలయ పూర్వ వైస్ ఛాన్సలర్ లక్ష్మీకాంత్ రాథోడ్ ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. గజ్వేల్ లో రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్చరీ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

# వంశీధర్ రావు ను కలిసిన గజ్వేల్ బిఆర్ఎస్ నాయకులు



**గజ్వేల్ అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సోదరుని కుమారుడు కల్వకుంట్ల వంశీధర్రావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన గజ్వేల్ బిఆర్ఎస్ నాయకులు కొమురవెల్లి ప్రవీణ్, విష్ణువర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ కెసిఆర్ సోదరుని కుమారుడు కల్వకుంట్ల వంశీధర్ రావు జన్మదినం పురస్కరించుకొని వారిని మర్యాదపూర్వ కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని, రాజకీయ వ్యాపారం రంగంలో రాణిస్తూ సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తున్న వంశీధర్ రావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత...

**-రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు..**

**జమ్మికుంట, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి):**
అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం జమ్మికుంట పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా స్థానిక బొమ్మల గుడి దగ్గరకు ఉదయం 5:30 గంటలకు ట్రాక్టర్ నెంబర్ ఏపీ 15 బి ఎన్ 8028 అను ట్రాక్టర్ ఇసుక లోడుతో విలాసాగర్ నుండి జమ్మికుంట వైపునకు వస్తుండగా పట్టుకొని ట్రాక్టర్లు చెక్ చేయగా ఇసుక తరలించడానికి అనుమతి పత్రాలు లేనందున ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ సిరిసేటి నరేష్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అధికారికంగా సదర్ సమ్మేళనం జరపడం సంతోషం



**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు...**
**- యాదవుల అభివృద్ధికి సర్కారు కట్టుబడి ఉంది...**
**- టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్...**

తెలంగాణస్టేట్ఇంచార్జ్ భాస్కర్ చారి,అక్టోబర్27(మనవార్త).
యాదవ సోదరులు దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే సదర్ ఉత్సవాలను ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవడం సంతోషకరమైన అంశమని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు ఇందిరా పార్క్ వద్ద ఏర్పాటు ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనం కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నేడు హైదరాబాదు, శివారు ప్రాంతాల అభివృద్ధిలో యాదవుల పాత్ర చాలా వరకు ఉందని అన్నారు. సదర్ అనేది యాదవుల ఖదార్ అని అందుకే ప్రతి దీపావళి పండుగ సందర్భంగా సదర్ ఉత్సవాలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా యాదవులకు కాంగ్రెస్ పార్టీ సర్కారు సముచిత స్థానం ఇవ్వాలని కోరారు.

# హైదరాబాద్ లో స్థిరపడ్డ వాస్తవ్యులకు కృతజ్ఞతలు తెలిపే ఆత్మీయ వేడుక



**ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్....**
**నిజాంపేట్ ( మన వార్త ప్రతినిధి రాజు) అక్టోబర్ 27**
కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ హైదర్ నగర్ కొత్త రోడ్ లో గల గ్రౌండ్ నుండి ర్యాలీగా బయలుదేరి నిజాం పేట్ లో గల సప్త పది ఫంక్షన్ హాల్, కార్మిక శాఖ మత్యులు వాసం శెట్టి సుభాష్ అభిమానులు, కార్యకర్తలు, శెట్టి బలిజ సంఘం నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్మిక శాఖ మత్యులు వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ హైదరాబాదులో స్థిరపడ్డ రామచంద్రపురం ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఎలెక్షన్ సమయంలో మీరు చేసిన, నాకు అధించిన ఆరాధన ను నేను మర్చిపోలేను అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ లో స్థిరపడ్డ రామచంద్ర పురం ఉమ్మడి గోదావరి జిల్లాల వారిని మీ నియోజకవర్గాల్లో సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కొత్త గా తీసుకొచ్చిన ఎం ఎస్ ఎం ఈ పాలసీల గురించి వివరించి పారిశ్రామికంగా ఎదగడానికి అలాగే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగుపడడం లో సహకరించాలని కోరారు.తెలంగాణ లో శెట్టి బలిజ సంఘం వారిని బీసీ ల నుంచి తొలగించి ఓసి లో చేర్చడం ద్వారా విద్య, వైద్యం, సంక్షేమ పథకాలకు చాల ఇబ్బందులు పడుతున్న మిమల్ని మళ్ళీ లలో చేర్చే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో తెలంగాణ ప్రభుత్వం తో మాట్లాడి సమస్య ను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తా అని చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలు ఏ సాయం కోరి వచ్చిన నా ఇంటి గడపలు 24 గంటలు తెరిచి ఉంటాయి. ప్రతి ఒక్కరికీ సాయం చేయడానికి ప్రయత్నం చేస్తా అని చెప్పారు. విద్య వైద్యం కోసం నా దగ్గర కి ఎప్పుడైనా రావచ్చు నేను ఆర్థికం గా ఐన ఇతర స్వచ్చంధ సంఘాల ద్వారా సాయం చేస్తా అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ అభిమానులు,అనుచరులు, ఎన్డీఏ కూటమి నాయకులు, శెట్టిబలిజ సంఘం నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడలో అక్రమ నిర్మాణాల జోరు




**- అనుమతులు జి ప్లస్ టు ఉంటే నిర్మాణాలు మాత్రం నాలుగు,ఐదు అంతస్తులు.**
**- వారికి సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, కిందిస్థాయి సిబ్బంది.**
**తెలంగాణస్టేట్ఇంచార్జ్ భాస్కర్ చారి,అక్టోబర్27,మనవార్త, ఘట్కేసర్.**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ మండలంలోని పోచారం మున్సిపాలిటీ చౌదరిగుడలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. ఈ అక్రమ నిర్మాణాలకు స్వయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు వారి కిందిస్థాయి సిబ్బంది సహకరిస్తున్నారని ఆరోపణలు. అనుమతులు ఉన్నా లేకున్నా సరే టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రసన్నం చేసుకుంటే చాలు నాలుగు లేదా ఐదు అంతస్తులు నిర్మాణం చేసుకోవచ్చు. పోచారం మున్సిపాలిటీలో అధికారుల మీద ఓవైపు ఆరోపణలు మరోవైపు విమర్శలు వస్తున్నా అధికారుల తీరు మారడం లేదు. అధికారుల అవినీతిపై అక్రమ సంపాదనపై విమర్శలు గుప్పుమంటున్న లైట్ తీసుకుంటున్న అధికారులు. అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతూ అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండికోడుతూ వారి జేబులు మాత్రం నింపుకుంటున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. దీనికి ఉదాహరణగా వెంకటాపురం వెళ్లే దారిలో జి ప్లస్ టు అనుమతులు ఉంటే నాలుగు ఐదు అంతస్తులు నిర్మిస్తున్న నిర్మాణదారుడు. ఆ నిర్మాణదారునికి టౌన్ ప్లానింగ్ అధికారుల, కిందిస్థాయి సిబ్బందిల సహాయ సహకారాలు మెండుగా ఉన్నాయని గుసగుసలాడుతున్న స్థానిక ప్రజలు. ఇదంతా మున్సిపాలిటీ కమిషనర్ కు తెలిసే జరుగుతుందా లేక తెలియకుండా జరుగుతుందా అనేది ప్రశ్నార్థకం..? ఏది ఏమైనా టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటికైనా అక్రమ నిర్మాణదారులకు సహకరించకుండా, వారిచ్చే ముడుపులకు ఆశపడకుండా మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని కోరుతున్న స్థానికులు.

# టపాకాయలు వద్దు దీపాలు ముద్దు..



**-దీపావళి అంటే వెలుగులు నింపాలి,కాలుష్యం కాదు...**
**-పర్యావరణాన్ని కాపాడుదాం..**
**-గాదె గుణసాగార్ నేత..**
**జమ్మికుంట, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి):**
పండగ ఏదైనా సంతోషంగా ఆనందంగా జరుపుకోవాలని పర్యావరణాన్ని కాపాడాలి, టపాసులు వద్దు దీపాలు ముద్దు అని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగార్ నేత తెలిపారు. ప్రకృతితో మమేకమైన మనం జీవన సౌందర్యాన్ని సంతోషంగా ఆస్వాదించాలి కానీ రోజురోజుకి మనం కాలుష్యకోరల్లో చిక్కుకుంటున్నాం.శబ్ద కాలుష్యం,పర్యావరణ కాలుష్య%శీ% పెరిగిపోదుంది. దీపావళి సమయంలో ఇది మరీ పెరిగిపోతుంది. ఆనందం కోసం టప్పసుల పేరుతో పర్యావరణానికి హాని చేస్తున్నాం. దీపావళి పండగ అంటే దీపాలతో వెలుగు నింపాలి కానీ టపాసులు కాల్చి కాలుష్యాన్ని కాదు అని తెలిపారు. దీపావళి రోజు పేల్చే టపాసుల కారణంగా పర్యావరణానికి పెద్ద ముప్పు వాటిల్లుతుంది. ఒక టపాసు పేలితే వచ్చే పొగ 500 సిగరెట్ల పొగతో సమానం అన్నది పరిశోధకులు చెబుతున్నారు. టపాసులు కాల్చడంతో వచ్చే శబ్దం వలన ధ్వని కాలుష్యం, పొగ వలన వాతావరణ కాలుష్యం అవుతుందన్నారు. పొగతో శ్వాస సంబంధిత రుగ్మతలకు దారితీస్తుంది. ఇంటిలో ఎవరికైనా ఆస్తమా ఉబ్బసం వ్యాధి ఉంటే టపాసులు నుంచి వచ్చే పొగ వలన అది మరింత తీవ్రత ఏర్పడి ప్రమాదానికి దారి తీస్తుంది. పండగ రోజు పటాసులు విరజిమ్మే క్రాకర్స్ పెద్ద పెద్ద శబ్దాలు చేయడం వలన చిన్న పిల్లలలో వినికిడి లోపం ఏర్పడుతుంది. గుండె సంబంధిత వ్యాధులకు లోనయ్యే అవకాశం ఉంటుంది. కావున పర్యావరణం దెబ్బతినకుండా దీపావళి పండుగను అందరు సురక్షితంగా జరుపుకోవాలని కోరారు.

# నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి ఆశీర్వధించిన పరకాల ఎమ్మెల్యే



**అక్టోబర్ 27బీహన్మకొండ జిల్లా, నడికూడ(మన వార్త ప్రతి నిధి శనిగరపు రమేష్)**
నడికూడ మండలం లోని నార్లపూర్ గ్రామం లో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి,శ్రీ బుజ్జమ్మ -శనిగరపు సాంబయ్య గారి మనవరాలు చి"వంశీ ప్రియా గారి నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి ఆశీర్వధించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు...అనంతరం చిన్నారికి చిరు కానుకను ఎమ్మెల్యే గారు అందిచారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని,నార్లపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి రాజయ్య,మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయిన రవీందర్ యాదవ్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు శనిగరపు సాంబయ్య, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్,మాజీ ఉపసర్పంచ్ కొమురవెల్లి సదానందం,సీనియర్ నాయకులు మెరుగు కొమురయ్య,ఓనగోని సంతోష్, బోగి నాగరాజు,నిగ్గుల రవీందర్, బండ అశోక్, భైరగోని శ్రీనివాస్, ఓనగోని చంద్రమౌళి,కొమురవెల్లి ప్రకాష్, భైరగోని రాజేందర్, ఓనగోని రామకృష్ణ, కొత్తపెల్లి విజేందర్,ఓరుగంటి భార్గవ్, భైరగోని బచ్చయ్య,నాగపూరి సారంగపాని,కొమురవెల్లి వీరేశం,కలకోటి వీరాస్వామి,శనిగరపు అమితాబచ్చన్,రమేష్,కడ్డీ, పోషయ్య,పెద్దబోయినా రాజయ్య,మరియు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ కాలేజీలో ఫీడ్ ది నీడ్ కార్యక్రమం నిర్వహణ




**-ఫోటో రైటవ్: ఫీడ్ ది నీడ్ కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థులు..**
**హానన్ వర్తి అక్టోబర్ 27(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** హ్యూమానిటీ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %డ% సైన్స్ వరంగల్ (కిట్స్ డబ్ల్యు) విధ్యార్థుల ఆధ్వర్యంలో కరుణ, సామాజిక బాధ్యత యొక్క విశేషమైన సంజ్ఞలో ఫీడ్ ది నీడ్ అనే పేరుతో ఒక ప్రభావవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించారని కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ ఫీడ్ ద నీడ్ సామాజిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం ఎంత ముఖ్యమో, సామాజిక స్పృహ, దయగల వ్యక్తులను అభివృద్ధి చేయడంలో విద్యా సంస్థల పాత్రను పటిష్టం చేసిందన్నారు. ఈ చొరవతో అవసరమైన కుటుంబాలకు భోజనం, ఆహార సామాగ్రిని అందించడమే కాకుండా ఆహార అభద్రత, సామాజిక సవాళ్లను ఎదుర్కోవడంలో సమాజ ప్రమేయం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచుతుందని, ఆహారం పంపిణీ చేయడం, విరాళాలు సేకరించడం నుండి యువత నేతృత్వంలోని సామాజిక బాధ్యత యొక్క ప్రాముఖ్యత పై అవగాహన పెంచడం వరకు వివిధ కార్యకలాపాలలో నిమగ్నం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమన్ని నిర్వహించిన విద్యార్థులను రాజ్యసభ మాజీ ఎంపీ, కిట్స్‌డబ్ల్యూ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కిట్స్ వరంగల్ యాజమాన్య సభ్యులు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కిట్స్‌డబ్ల్యు అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ ఎఫైర్స్, ప్రొఫెసర్ ఏం శ్రీలత, అసోసియేట్ డీన్, ప్రొఫెసర్, ఎం. నర్సింహారావు, ప్రొఫెసర్ పిఆర్ఓ డాక్టర్ డి ప్రభాకరాచారి, హ్యూమానిటీ క్లబ్‌సి ఫ్యాకల్టీ ఇంచార్జి డాక్టర్ జి. శ్రీనివాసరావు, హ్యూమానిటీ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ అబూబకర్, సంయుక్త కార్యదర్శులు బి. ఈశ్వర్ దత్తు, టి.సంజన, వి.హృషిత, ఎ. అభిచరణ్ అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.